
వాంకిడి: ఖమాన గ్రామంలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు


కౌటాల: శివాలయంలోని పుట్టలో పాలు పోస్తున్న భక్తులు


దహెగాం: గెర్రెలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు


కెరమెరి: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

ఘనంగా నాగుల పంచమి

వాంకిడి/కౌటాల/ దహెగాం/ కెరమెరి/ రెబ్బెన/ జైనూర్/ లింగాపూర్/ బెజ్జూర్/ ఆసిఫాబాద్ అర్బన్/ ఆసిఫాబాద్‌రూరల్: నాగులపంచమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు భక్తులు అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆయా ప్రాంతాల్లోని పుట్టలకు మహిళలు పూజలు చేసి, పాలు పోసి సల్లంగా చూడాలని వేడుకున్నారు. పూలు, కొబ్బరికాయలు, జొన్నపేలాలు, మంగళహారతులతో పుట్టలకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఇళ్లలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రావణ శుద్ధ చతుర్థి సందర్భంగా స్త్రీలు ఉపవాసాలు చేపట్టారు. జాజి, సంపెంగ పుష్పాలతో నాగదేవతను పూజించారు.


కౌటాల: పూజలు చేస్తున్న భక్తులు


వాంకిడి: శివ కేశవ ఆలయంలో నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు


బెజ్జూర్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు


రెబ్బెన: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు


జైనూర్: పూజలు చేస్తున్న మహిళలు


లింగాపూర్: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

క్లుప్తంగా

కౌటాల తహసీల్దార్‌గా కిరణ్‌కుమార్


కిరణ్‌కుమార్

కౌటాల: కౌటాల తహసీల్దార్‌గా టి.కిరణ్‌కుమార్ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మంచిర్యాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది కిరణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

పెంచికల్‌పేట్ తహసీల్దార్‌గా..

పెంచికల్‌పేట్: మండల తహసీల్దార్‌గా డి.వెంకటేశ్వర్‌రావు నియమితులయ్యారు. ఈమేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఒంటి కాలిపై 'భగీరథ' కార్మికుల నిరసన


కెరమెరి: నిరసన తెలుపుతున్న కార్మికులు

కెరమెరి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కేస్లాగూడ పంప్‌హౌస్ వద్ద మిషన్ భగీరథ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్మికులకు ఐదు నెలల వేతనాలు విడుదల చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న చరిత్ర (హిస్టరీ) సబ్జెక్టుకు సంబంధించి గెస్ట్ లెక్చరర్‌గా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం తెలిపారు. అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 25లోగా దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 7013607011పై సంప్రదించాలని కోరారు.

వీర్దండి యువకుడికి ఆర్మీలో ఉద్యోగం


ఈర్ల సాయికృష్ణ

కౌటాల: మండలంలోని వీర్దండి గ్రామానికి చెందిన యువకుడు ఈర్ల సాయికృష్ణ ఉత్తమ ప్రతిభ కనబర్చి బీఎస్ఎఫ్ జవాన్‌గా ఎంపికయ్యాడు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఈర్ల భీమయ్య –ఝాన్సీరాణి దంపతులకు సాయికృష్ణ పెద్ద కుమారుడు. సాయికృష్ణ చిన్నప్పుడే తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సాయికృష్ణ వీర్దండి గ్రామంలోని అమ్మమ్మ కొడితాటిల్ సులోచన వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఆర్మీలో ఉద్యోగం సాధించాడు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్

కుమురంభీం	:	జైలర్

కాగజ్‌నగర్

వెంకటరమణ	:	జైలర్

- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.40
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	80
వంకాయ	60
బీరకాయ	80
కాకరకాయ	80
బెండకాయ	60
అలసంద	60
దొండకాయ	100
పచ్చిమిర్చి	100
పాలకూర	60
సోరకాయ	60
చిక్కుడు కాయ	80
గోబి(పూల్)	100
క్యాబేజి	60

-ఆసిఫాబాద్‌అర్బన్

సీనియర్ సిటిజన్లకు సన్మానం


దహెగాం: సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు


వాంకిడి: సీనియర్ సిటిజన్లతో తహసీల్దార్

దహెగాం: సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వృద్ధులను సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన బుడిపెల్లి మల్లక్క, తుమ్మిడె ఎంకుబాయి, పుల్గం వెంకయ్య, ఐనం గ్రామానికి చెందిన ధనూరి సోమయ్య, కొండయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీటీ బక్కయ్య, ఆర్ఐ నాందేవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రహీముద్దిన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ సీనియర్ సిటిజన్ దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని సీనియర్ సిటిజన్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం వారికి ఈవీఎం, వీవీప్యాట్‌లపై తహసీల్దార్ అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ఐలు మాజిత్, ప్రమీల పాల్గొన్నారు.

జైనూర్‌లో..

జైనూర్: ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి ఎన్నికలు, ఓటు వినియోగించే విధానంపై తహసీల్దార్ సమీర్ హైమద్ ఖాన్ అవగాహన కల్పించారు. ఎంపీడీవో ప్రభుదయ, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: ప్రతీ ఒక్కరు వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా నిలవాలని డీటీ బ్రహ్మేశ్వర్ అన్నారు. ప్రపంచ సీనియర్ సిటజన్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్లను శాలువాలతో సన్మానించారు.

సిర్పూర్ (టి)లో..

సిర్పూర్(టి): సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల ఇన్‌చార్జి తహసీల్దార్ లలిత ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మండలంలోని పారిగాం గ్రామంలోని సీనియర్ సిటిజన్లను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

ఆలయాల్లో 'శ్రావణ' సందడి


కాగజ్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

ఆసిఫాబాద్: పవిత్ర శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. జిల్లా కేంద్రంలోని బాలేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు బాలేశ్వర శర్మ, శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పండరినాథ ఆలయం, శివకేశవ మందిర్, కేస్లాపూర్ హనుమాన్ మందిర్, బజార్‌వాడీ శివాలయంతో పాటు పట్టణంలోని ఇతర ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు.

ఈజ్‌గాం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్: నాగుల పంచమి, శ్రావణ మాసం మొదటి సోమవారం సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాం శివమల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఈవో వేణుగోపాల్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

ఆసిఫాబాద్‌రూరల్: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సమగ్రశిక్ష సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వరూప రాణి అన్నారు. సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యాశాఖలో సమగ్రశిక్షలో పని చేస్తున్న ఐఈఆర్‌పీ, సీఆర్‌పీ, ఎంఐఎస్ కోర్డినేటర్, కంప్యూటర్ అపరేటర్లు, కేజీబీవీ, యూఆర్‌ఎస్ టెక్నికల్ స్టాఫ్, వివిధస్థాయి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయకులు నగేశ్, సురేశ్, సంతోష్, విజయలక్ష్మి, యాదగిరి ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక...

సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా మోహన్, జిల్లా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తుకారాం, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, పవన్ కుమార్, సందీప్, రమణలను ఎన్నుకున్నారు.

పద్మశాలీలు ఐక్యత చాటాలి

ఆసిఫాబాద్‌అర్బన్: పద్మశాలీలు ఐక్యతను చాటాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనంలో వచ్చే నెల 3వ తేదీన హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావానికి సంబంధించిన పోస్టర్లను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజన్న, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీలో చేరడానికి చివరి అవకాశం

కాగజ్‌నగర్‌టౌన్: ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటివరకు డిగ్రీలో చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి స్పెషల్ డ్రైవ్ పేరిట చివరి అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం తెలిపారు. ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 4 వరకు విద్యార్థులు దోస్త్ యాప్‌లో నమోదు చేసుకొని డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఇతర వివరాలకు 7013607011, 9440194179లలో సంప్రదించాలని కోరారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి


రోడ్డు పనులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సంతోష్

రెబ్బెన: మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తామని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. రూ.10లక్షల జెడ్పీ నిధులతో నంబాలలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్న సోమశేఖర్, వార్డు సభ్యులు సంజీవ్‌కుమార్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబరాలు


దహెగాం: సంబరాల్లో పాల్గొన్న నాయకులు


కౌటాలలో..

దహెగాం: సిర్పూర్(టి) నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ దక్కడంతో సోమవారం మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భారీగా బాణసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోనేరు కోనప్పతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల రైతుబంధు సమితీ కన్వీనర్ సంతోష్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాద్‌రాజు, నాయకులు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: మండల కేంద్రంలోని కుమురంభీం చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సిర్పూర్(టి) ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్పను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, పార్టీ మండలాధ్యక్షుడు ఆదే వసంత్‌రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మెర్పల్లి బ్రహ్మయ్య, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు రవీందర్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు పెద్దపల్లి హన్మంతు, నాయకులు మధుకర్, రమేశ్, ఆగయ్య, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాంచందర్, బాపు, సంతోష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్‌టౌన్: సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థిగా కోనేరు కోనప్పను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు.

కోవ లక్ష్మికి టికెట్ కేటాయించడంపై హర్షం

కెరమెరి: ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా కోవ లక్ష్మి పేరును సీఎం కేసీఆర్ ఖరారు చేయడంతో మండలంలో ఆ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. జెడ్పీటీసీ సెడ్మక దుర్పతబాయి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై టపాసులు పేల్చారు.


వాంకిడి: సంబరాల్లో నాయకులు


కెరమెరి: టపాసులు కాల్చుతున్న నాయకులు

వాంకిడి: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్‌ను కోవ లక్ష్మికి కేటాయించడంతో మండల కేంద్రంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై టపాసులు కాల్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జబోరె పెంటు, సర్పంచులు బండె తుకారాం, అయ్యుబ్, కమలాకర్, ఉప సర్పంచ్‌లు పవన్ సాయి, బబ్లు, నాయకులు రాకేశ్, రాజ్‌కుమార్, అశోక్, సోయం భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా జెడ్పీచైర్‌పర్సన్ కోవ లక్ష్మిని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని కోవ లక్ష్మి నివాసంలో ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, అమర్‌బిన్ అహ్మద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెబ్బెన: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మికి టికెట్ కేటాయించటాన్ని హర్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో, గోలేటి టౌన్‌షిప్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ సౌందర్య, సర్పంచులు అహల్యాదేవి, సుమలత, పోషయ్య, పోషమల్లు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ వనజ, నాయకులు అజయ్ జైస్వాల్, ఆనంద్, నరేందర్, టీబీజీకేఎస్ మాజీ ఏరియా ఉపాధ్యక్షుడు సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను కోవ లక్ష్మికి కేటాయించిన సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాయకులు జాదవ్ గణపత్, జాదవ్ మంగు, బలిరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో లేగదూడ మృతి

బెజ్జూర్: మండలంలోని కుశ్నపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో లేగదూడ మృతిచెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. శ్రీరామ భాస్కర్‌కు చెందిన లేగదూడ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

'కాలనీలు శుభ్రం చేయించండి'

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని కాలనీలను గత రెండు నెలలుగా శుభ్రం చేయకపోవడంతో డ్రెయినేజీలు కంపుకొడుతున్నాయని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్ అన్నారు. ఈమేరకు సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చరణ్, వినోద్, ప్రదీప్, కిరణ్, హరీష్, జిలాని తదితరులు ఉన్నారు.

గ్రామీణ మద్యం దుకాణాలకే డిమాండ్

చింతలమానెపల్లి: మద్యం దుకాణాల టెండర్లు ముగిశాయి. లక్కీ లాటరీ ద్వారా మద్యం దుకాణాల నిర్వాహకులను ప్రభుత్వం ఎంపిక చేసింది. జిల్లాలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. జిల్లాలో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో మొత్తంగా 32 మద్యం దుకాణాలకు టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించింది. ఈనెల 18 వరకు దరఖాస్తులు స్వీకరించగా మొత్తం 967 దరఖాస్తులు వచ్చాయి. కాగజ్‌నగర్ పట్టణంలో 14 నుంచి 19 వరకు 6 దుకాణాలు ఉండగా, వీటిలో 19వ దుకాణానికి అధికంగా 49 దరఖాస్తులు వచ్చాయి. ఆసిఫాబాద్ పట్టణంలో 1 నుంచి 6వరకు 6 మద్యం దుకాణాలు ఉండగా వీటిలో 6వ దుకాణానికి 39 దరఖాస్తులు వచ్చాయి. దహెగాం మండల కేంద్రంలోని దుకాణానికి జిల్లాలో అత్యధికంగా 86 దరఖాస్తులు వచ్చాయి. వాంకిడి మండల కేంద్రంలోని దుకాణానికి 70, కెరమెరి మండలం గోయగాం దుకాణానికి 64, బెజ్జూర్ దుకాణానికి 59, చింతలమానెపల్లి మండలం గూడెం దుకాణానికి 57 దరఖాస్తులు వచ్చాయి. మద్యం వ్యాపారస్తులు గ్రామీణ మండలాలలో బెల్టుదుకాణాలతో అధికంగా చార్జీలు వసూలు చేస్తూ లాభాలు గడిస్తుండడంతోనే గ్రామీణ మండలాల దుకాణాల వైపు ఆసక్తి చూపుతున్నట్లు పలువురు వ్యాపారులు పేర్కొనడం గమనార్హం.

సర్వసభ్య సమావేశం వాయిదా

రెబ్బెన: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. సమావేశానికి అవసరమైన సభ్యుల కోరం లేని కారణంగా సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. తదుపరి సమావేశాన్ని నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి


చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రెబ్బెన: పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం వరమని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మి, సర్పంచులు చెన్న సోమశేఖర్, అహల్యాదేవి, పోషమల్లు, బీఆర్‌ఎస్ నాయకులు జహురొద్దీన్, పందిర్ల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.